క్లుప్తంగా

జీవన్‌కు డాక్టరేట్



కేయూ క్యాంపస్: కాకతీయ యూనివర్సిటీ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్‌స్ట్రుమెంటేషన్ విభాగం పరిశోధకుడు బత్తిని జీవన్‌కు యూనివర్సిటీ డాక్టరేట్ ప్రకటించింది. పర్‌ఫార్మెన్స్ ఇంప్రూవ్‌మెంట్ ఆఫ్ ఫిన్‌పెట్ బేస్డ్ డిజిటల్ వీఎల్ఎస్ఐడీ కాడర్స్ మల్టిప్లెక్సెర్స్ అండ్ థెయిర్ అప్లికేషన్స్ అనే అంశంపై అసిస్టెంట్ ప్రొఫెసర్ శివాని పర్యవేక్షణలో సమర్పించిన పరిశోధనాత్మక సిద్ధాంత గ్రంథానికి జీవన్‌కు డాక్టరేట్ ప్రదానం చేసినట్లు కేయూ పరీక్షల నియంత్రణాధికారి ప్రొఫెసర్ మల్లారెడ్డి తెలిపారు.

స్వర నీరాజనంలో సనశ్రీ

వరంగల్: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలంలోని శుభం ఫంక్షన్ హాల్‌లో ఓ ప్రైవేటు ఛానల్ ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ పర్యవేక్షణలో నిర్వహించిన భద్రాద్రి స్వరాంజలిలో నగరంలో కొత్తవాడకు చెందిన గాయకురాలు సనశ్రీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమెకు నిర్వాహకులు అవార్డు అందజేశారు. ఈ కార్యక్రమంలో రెండు తెలుగురాష్ట్రాలతో పాటు సౌత్ ఇండియన్ సింగర్లు పాల్గొన్నారని నిర్వాహకులు అనుమాండ్ల నాగరాజు తెలిపారు.

'కనిష్క'లో సంక్రాంతి సంబరాలు



హసన్‌పర్తి: భీమారంలోని కనిష్క మహిళా డిగ్రీ, పీజీ కళాశాలలో ఆదివారం ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు వేసిన ముగ్గులు, ప్రదర్శించిన సాంస్కృతి కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ వెంకట్, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఆహార నియమాలు, శారీరక శ్రమతో గుండె పదిలం

వరంగల్ చౌరస్తా: ఆహార నియమాలు పాటిస్తూ, శారీరక శ్రమ చేస్తే గుండె వ్యాధులు దరి చేరవని గుండె వైద్య నిపుణులు వి.దయాసాగర్ తెలిపారు. వరంగల్ జేపీఎన్ రోడ్డులోని దినేష్ హార్ట్ క్లినిక్‌లో 4డీ ఎకో మిషన్‌ను ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో గుండె వ్యాధి నిపుణుడు ఎస్.దినేష్, వైద్యులు సామ్యూల్, శ్రీనివాస్, శ్రవణ్ కుమార్, మమతరెడ్డి, పోల నటరాజ్, ఐఎంఏ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

క్రీడల్లోనూ రాణించాలి



ఖిలా వరంగల్: విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని వరంగల్ తవక్కల్ వెల్ఫేర్ ట్రస్ట్ చైర్మన్ ఎంఏ.జబ్బార్ సూచించారు. వరంగల్ కరీమాబాద్ రోడ్డు ఎస్ఆర్ఆర్ తోటలోని తవక్కల్ వెల్ఫేర్ ట్రస్ట్ ప్రధాన కార్యాలయంలో జబ్బార్‌ను క్రికెట్ జట్టు క్రీడాకారులు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరీమాబాద్ రామస్వామి క్రీడాప్రాంగణంలో నన్నపునేని నరసింహమూర్తి చారిటబల్ ట్రస్ట్ సహకారంతో జరగనున్న తెలంగాణ రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీల్లో విజయం సాధించి ఓరుగల్లు కీర్తిని చాటాలని సూచించారు. అనంతరం క్రికెట్ జట్టుకు ఆర్థిక చేయూతనందించి అభినందించారు. కార్యక్రమంలో ఎండి.చాంద్ పాషా, క్రికెట్ టీమ్ కెప్టెన్ అరీపొద్దీన్, అబ్దుల్ అజీజ్, అఫ్రోజ్, అమీర్, మున్నా, ఖలీద్, ఆసిఫ్ తదితరులు పాల్గొన్నారు.

వేంకటేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు

వరంగల్ చౌరస్తా: ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా వరంగల్ రామన్నపేట బట్టల బజారులోని వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో 24వ రోజు ఆదివారం అమ్మవారికి గాజుల అలంకరణ, కుంకుమార్చన పూజలు నిర్వహించారు. పూజలు చేసిన అనంతరం భక్తులు మంగళ శాసనాలు చేసి తీర్థప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి ఎలపాటి రత్నాకర్ రెడ్డి, అర్చకులు పాల్గొన్నారు.

సేవా కార్యక్రమాల్లో ముందుండాలి

న్యూశాయంపేట: స్వచ్ఛంద సంస్థ ద్వారా పేదలకు మేలు జరిగేలా పలు కార్యక్రమాలు నిర్వహించాలని ముస్లిం వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు మహ్మద్ అబ్దుల్ కలీం సూచించారు. హనుమకొండ లష్కర్‌బజార్‌లోని సంస్థ కార్యాలయంలో ఆదివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా సంస్థ కార్యాలయానికి సౌదీ అరేబియా జెద్దా కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు అక్తర్ షరీఫ్, అబ్దుల్ కలీం విచ్చేసిన సందర్భంగా వారిని సన్మానించారు. అనంతరం ఉర్దూ, తెలుగు నూతన సంవత్సర క్యాలెండర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సెక్రటరీ సిరాజ్‌అహ్మద్, మహబూబ్‌అలీ, సలీం, చిస్తీహసన్, తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల విస్తృత తనిఖీలు

ఆత్మకూరు : అంతర్ రాష్ట్ర దొంగల ముఠా రాష్ట్రంలోని ఆరు శనివారం అరగంటలో చైన్ స్నాచింగ్‌కు పాల్పడి వరంగల్ జిల్లా వైపునకు వచ్చారనే అనుమానంతో ఆదివారం ఏసీపీ శివరామయ్య, ఆత్మకూరు సీఐ గణేష్‌కుమార్ జాతీయ రహదారిపై గుడెప్పాడ్ వద్ద చెక్ పోస్ట్ నిర్వహించి ప్రతి వాహనాన్ని తనిఖీ చేశారు. అనంతరం ఈసందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ.. చైన్ స్నాచింగ్ చోరీలకు పాల్పడే ముఠాను కమిషనరేట్ పోలీసులు గుర్తించి ఫొటోలను సామాజిక మాధ్యమాల్లో విడుదల చేశారని చెప్పారు. ఎక్కడైనా అనుమానాస్పదంగా ఎవరైనా కనిపిస్తే గుర్తించి వెంటనే డయల్ 100కు లేదా.. స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

కమలాపూర్‌లో..

కమలాపూర్: హైదరాబాద్‌లో చైన్ స్నాచింగ్‌లు, వరుస దొంగతనాలకు పాల్పడ్డ అంతర్ రాష్ట్ర నేరస్తులు వరంగల్ నగరంలోకి వచ్చారన్న సమాచారం మేరకు కమలాపూర్‌తో పాటు మండలంలోని అంబాల, మర్రిపల్లిగూడెం, ఉప్పల్, దేశరాజుపల్లి తదితర గ్రామాల్లో పోలీస్ ఇన్‌స్పెక్టర్ బి.సంజీవ్ ఆధ్వర్యంలో కమలాపూర్ పోలీసులు ఆదివారం వాహన తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా చెక్‌పోస్ట్, మొబైల్ పార్టీలతో ఆయా మార్గాల్లో ప్రయాణించే వాహనాలను, అందులోని వ్యక్తులను క్షుణ్ణంగా తనిఖీ చేసి అనుమానితులను విచారించి వదిలిపెట్టారు. చైన్ స్నాచర్లపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తూ ఆయా గ్రామాల్లో అవగాహన కల్పించారు. అపరిచితులు, చైన్ స్నాచింగ్ నేరగాళ్లు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఎస్సైలు చరణ్, సతీష్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



ఆత్మకూరు: వాహనదారుల వివరాలు తెలుసుకుంటున్న పోలీసులు



కమలాపూర్: డ్రైవర్లకు అవగాహన కల్పిస్తున్న ఎస్సై

బీజేపీ అసత్య ప్రచారాలను తిప్పికొట్టాలి

● పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

పరకాల: పనిపాట లేకుండా గ్రామాల్లో బీజేపీ నాయకులు చేస్తున్న అసత్య ప్రచారాలను తిప్పికొట్టాలని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పిలుపునిచ్చారు. బీజేపీ పేరు చెప్పుకుంటూ గ్రామాల్లో, వాడ వాడకు తిరిగే నాయకులను, కార్యకర్తలను ఆ పార్టీ పరిపాలిస్తున్న రాష్ట్రాల్లో ఏమేమి సంక్షేమ పథకాలు అమలు అవుతున్నాయో ప్రశ్నించాలన్నారు. ఆదివారం ప్రగతి సింగారంలోని తన నివాసంలో పరకాల మండలంలోని అలియాబాద్, కామారెడ్డిపల్లె, పోచారం, వెల్లంపల్లి, పైడిపల్లి గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ ముఖ్యకార్యకర్తలతో ఎమ్మెల్యే ధర్మారెడ్డి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్‌ను తిరిగి అధికారంలోకి తీసుకొచ్చేందుకు కార్యకర్తలంతా సైనికుల్లా పనిచేయాలన్నారు. దేశంలోనే తిరుగులేని శక్తిగా మారబోతున్నందున బీజేపీ నాయకులు జీర్ణించుకోలేక ప్రజలను పక్కదోవపట్టించే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను గ్రామాల్లోని ప్రతి ఇంటింటికి తిరిగి వివరించాలన్నారు. అభివృద్ధికి సహకరించకుండా బీజేపీ నాయకులు చేస్తున్న కుట్రలను త్వరలోనే తెలిసోచ్చేవిధంగా ప్రజలు బుద్ధి చెప్పటం ఖాయమన్నారు. బీజేపీ నాయకుల మోచేతి నీళ్లు తాగే కొంతమంది నాయకుల మాటలను అసలు లెక్కలోకి తీసుకోవద్దన్నారు. బీజేపీ నాయకులు బీఆర్ఎస్‌పై తప్పుడు ప్రచారాలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. కార్యక్రమంలో ముఖ్యనాయకులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే ధర్మారెడ్డి

వివిధ కమిటీలు, అధ్యక్షుల ఎన్నిక

సామిల్ లేబర్ల మండల కార్యవర్గం..

కమలాపూర్: కమలాపూర్ మండల కేంద్రంలో ఆదివారం జరిగిన సామిల్ లేబర్ల కార్యవర్గ సమావేశంలో మండల నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఎడ్ల రాజు (జేపీ), ఉపాధ్యక్షుడిగా జేరుపోతుల సాంబయ్య, ప్రధాన కార్యదర్శిగా జన్ను అయిలయ్య, కోశాధికారిగా సల్ల మొగిలి, సలహాదారులుగా జన్ను పెద్ద సారయ్య, రాంశెట్టి మల్లయ్య, శ్రీనివాస్, కుమారస్వామి, మోహన్ ఎన్నికయ్యారు.



రాజు

అంబేడ్కర్ సంఘం జిల్లా అధ్యక్షుడిగా..

ఎల్కతుర్తి: తెలంగాణ అంబేడ్కర్ సంఘం హనుమకొండ జిల్లా అధ్యక్షుడిగా మండల కేంద్రానికి చెందిన అంబాల ఆనంద్‌ను నియమించినట్లు ఆసంఘం రాష్ట్ర అధ్యక్షుడు పోతరాజు లాలయ్య ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆనంద్ మాట్లాడుతూ.. తనపై ఉన్న నమ్మకంతో జిల్లా పదవి అప్పగించినందుకు రాష్ట్ర నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.



ఆనంద్

రెడ్డి సంఘం ఎన్నికలు

ఆత్మకూరు: మండల కేంద్రంలోని రెడ్డి సంఘం ఎన్నికలు ఆదివారం నిర్వహించగా.. అధ్యక్షుడిగా రేవూరి ప్రభాకర్ రెడ్డి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. రెడ్డి సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.



ప్రభాకర్‌రెడ్డి

పంచాయతీ అధికారుల సంఘం అధ్యక్షుడి నియామకం

పరకాల: తెలంగాణ రాష్ట్ర మండల పంచాయతీ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా పరకాల మున్సిపల్ కమిషనర్ టి.శేషాంజన్‌స్వామి నియమితులయ్యారు. ఆదివారం అబ్దుల్లాపూర్‌మెట్‌లో మండల పంచాయతీ అధికారుల కార్యవర్గ ఎన్నికలు నిర్వహించారు.



శేషాంజన్‌స్వామి

గుడిసెలు వేసుకున్న పేదలకు ఇళ్లు మంజూరు చేయాలి

శాయంపేట : మండలంలోని మాందారిపేట గ్రామ శివారులో ప్రభుత్వ స్థలంలో గుడిసెలు వేసుకున్న వారికి పట్టాలు అందజేయాలని సీపీఐ(ఎంఎల్) రెవల్యూషనరీ ఇన్షియేటివ్ తెలంగాణ కమిటీ కార్యదర్శి గడ్డం సదానందం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని పెద్దకోడెపాక రెవెన్యూ శివారు పరిధిలో సర్వే నంబర్ 632 1,633లో ప్రభుత్వ స్థలంలో ఇల్లులేని నిరుపేదలు వేసుకున్న గుడిసె స్థలాలను ఆదివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గుడిసెలు వేసుకున్న నిరుపేదలకు సంపూర్ణ మద్దతును ప్రకటించారు. ఇంటి స్థలాలను సాధించే వరకు పోరాడాలని పిలుపునిచ్చారు. పోరాటానికి నాయకత్వం వహిస్తున్న పార్టీలన్నిటికి విప్లవ జేజేలు తెలపుతూ తమ విప్లవ పార్టీ కూడా ఐక్య సంఘటనలో కలిసి వస్తుందని తెలిపారు. దేశంలో రాజ్యమేలుతున్న మనువాద ఫాసిస్ట్ పాలనను వ్యతిరేకించి శక్తులన్నిటితో కలిసి ఐక్య పోరాటంలో పాల్గొంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు పరకాల తిరుపతి, సీపీఐ జిల్లా కార్యదర్శి తోట బిక్షపతి, ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బొట్ల ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు చింతల భాస్కర్, బీఎస్ఎస్ నాయకుడు సుమన్, సామాజిక కార్యకర్త దామెరకొండ కొమురయ్య పాల్గొన్నారు.

భీమదేవరపల్లి: ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకున్న పేదలకు వెంటనే ప్రభుత్వం పట్టాలు ఇవ్వాలని సీపీఐ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి డిమాండ్ చేశారు. భూపోరాటాల్లో భాగంగా భీమదేవరపల్లి సమ్మక్క గుట్టల వద్ద పలు గ్రామాలకు చెందిన పేదలు గుడిసెలు వేసుకోగా ఆదివారం అట్టి గుడిసెలను సందర్శించిన భిక్షపతి మాట్లాడుతూ ప్రభుత్వ స్థలాల్లో గుడిసెలు వేసుకొన్న ఇళ్లులేని పేదలకు జీఓ నంబర్ 58, 59 ప్రకారం పట్టాలు ఇవ్వాలన్నారు. అదేవిధంగా ఇళ్ళు నిర్మించుకునేందుకు రూ.5లక్షలు సైతం అందించాలన్నారు. జిల్లా వ్యాప్తంగా కొనసాగుతున్న భూపోరాటంలో పాల్గొంటున్న వారికి త్వరగా పట్టాలు ఇవ్వాలని లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు ఆదరి శ్రీనివాస్, నాయకులు ఆదరి రమేష్, స్వప్న, భాస్కర్ కుమార్, స్వామి, రాజేందర్ ఉన్నారు.



శాయంపేట : మాట్లాడుతున్న సదానందం



భీమదేవరపల్లి: పేదలతో మాట్లాడుతున్న భిక్షపతి

కరపత్రాల ఆవిష్కరణ



కరపత్రాలు ఆవిష్కరించిన ఎమ్మెల్యే రమేష్

ఐనవోలు: కొండపర్తిలో ఫిబ్రవరి 8 నుంచి 12 వరకు ధ్వజస్తంభం, గ్రామ దేవత బొడ్రాయి ప్రతిష్ఠ నిర్వహిస్తున్నారు. ఈనేపథ్యంలో కొండపర్తి గ్రామస్తులు ఆదివారం ఎమ్మెల్యే అరూరి రమేష్‌ను హనుమకొండలోని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా ధ్వజస్తంభం, గ్రామ దేవత బొడ్రాయి ప్రతిష్ఠాపన ఉత్సవాలకు సంబంధించిన కరపత్రాలను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. అనంతరం గ్రామస్తులు ఎమ్మెల్యేను ఉత్సవాలకు హాజరుకావాలని ఆహ్వానించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పోలెపల్లి శంకర్ రెడ్డి, మండల వైస్ తంపుల మోహన్, ధర్గా సొసైటీ వైస్ చైర్మన్ మాదాసు బాబు, సర్పంచ్ కట్కూరి రాజమణి, ఉప సర్పంచ్ సంపత్‌రావు, కట్కూరి రాజు, పిట్టల సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

నారసింహుడి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

దామెర: మండలంలోని ఊరుగొండ శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉత్సవాల్లో భాగంగా ఆదివారం ప్రాభోకం, తొలక్కం కార్యక్రమాలు వేద పండితుల మంత్రోచ్చరణ మధ్య నిర్వహించారు. శ్రీ లక్ష్మీ నరసింహస్వామికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి, దూపదీప నైవేద్యాలు సమర్పించారు. పూజా కార్యక్రమాలను ప్రధాన అర్చకులు తూపురాణి మధుసూధనాచార్యులు, రంగాచార్యులు, శ్రీనివాసచార్యులు, వినాయకచార్యులు నిర్వహించగా సర్పంచ్ గోగుల సత్యనారాయణ రెడ్డి, ఉపసర్పంచ్ విద్యాసాగర్, బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు కూనాటి సునిల్‌రెడ్డి, భక్తులు పాల్గొన్నారు.



పూజలు నిర్వహిస్తున్న శ్రీనివాసాచార్యులు

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

కాజీపేట: కాజీపేట 63వ డివిజన్ బాపూజీనగర్ వెంకటలక్ష్మి కూరగాయల మార్కెట్ నుంచి విద్యానగర్ ఉన్నత పాఠశాల వరకు రూ.13లక్షల వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్డు పనులను కార్పొరేటర్ విజయశ్రీ రజాలీ ఆదివారం ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు, అధికారులు పాల్గొన్నారు.

మిత్రుడి కుటుంబానికి చేయూత



శాయంపేట : మండల కేంద్రానికి చెందిన బాసని సమ్మయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా అతని కుమారుడు వేణుగోపాల్‌తో పదో తరగతి చదువుకున్న స్నేహితులు ఆదివారం వారి కుటుంబ సభ్యులకు రూ.10వేల సాయం అందజేశారు. బత్తుల శ్రీధర్, బత్తుల కార్తిక్, కిషన్, గట్టు శ్రీను, బాసని రమేష్, కరీంపాషా, రమేష్, రంజిత్, శ్రీకాంత్, రాజుకుమార్, మహేందర్, రాజు పాల్గొన్నారు.

రాజ్‌కుమార్ శాస్త్రికి పురస్కారం

కాశిబుగ్గ: యూఎస్ఏ ఆస్ట్రాలజీ ఫెలోషిప్ అవార్డు, మహర్షి అగస్త్య జ్యోతిష్యరత్న అంతర్జాతీయ పురస్కారాన్ని నగరంలోని కొత్తవాడకు చెందిన జ్యోతిష్య వాస్తు పండితుడు, పురోహితుడు రాజ్‌కుమార్ శాస్త్రి అందుకున్నారు. ఇంటర్నేషనల్ ఆలిండియా ఫెడరేషన్ ఆఫ్ ఆస్ట్రాలజీ ప్రముఖ జ్యోతిష్య సంస్థల విశ్వవిద్యాయాల సంయుక్త నిర్వహణలో బెంగుళూరులో శనివారం నిర్వహించిన లైవ్ టాక్ షోలో పురస్కారాన్ని రాజ్‌కుమార్ స్వీకరించారు.

విద్యుత్ మీటర్లు బిగించుకోవాలి

శాయంపేట : శాయంపేట దళిత కాలనీవాసులు విద్యుత్ అక్రమంగా వినియోగించుకోకుండా మీటర్లు బిగించుకోవాలని, విద్యుత్ చౌర్యానికి పాల్పడితే క్రిమినల్ కేసులు పెడతామని విద్యుత్‌శాఖ ఏఈ రాజ్‌కుమార్ తెలిపారు. ఈ మేరకు మండలంలోని మాందారిపేటలోని దళిత కాలనీలో ఆదివారం ఏఈ రాజ్‌కుమార్, విద్యుత్ సిబ్బంది ఇంటింటికీ తిరిగి విద్యుత్ మీటర్లు బిగించుకోవాలని కాలనీవాసులకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీలకు 101యూనిట్ వరకు విద్యుత్ సంస్థ నుంచి ఉచిత విద్యుత్ అందుతుందని తెలిపారు. 101యూనిట్ దాటిన తర్వాత విద్యుత్ బిల్లులు చెల్లించాలని సూచించారు. మీటర్ లేకుండా విద్యుత్ చౌర్యానికి పాల్పడితే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో లైన్‌మెన్ రాములు, మం



విజ్ఞప్తి పత్రాలను అందజేస్తున్న రాజ్‌కుమార్

అవయవదానం అత్యున్నతమైనది

భీమదేవరపల్లి: అవయవదానం అత్యున్నతమైనదని నేత్ర, శరీర అవయవదాతల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ పరికిపండ్ల అశోక్ అన్నారు. మండలంలోని ముల్కనూర్ అంబేడ్కర్ చౌరస్తాలో సర్పంచ్ మాడ్గుల కొంరయ్య అధ్యక్షతన అవయవదాన అవగాహన బ్రోచర్‌ను ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ.. మృతదేహాలను కాల్చడం, పూడ్చిపెట్టకుండా అవయవదానం చేయడం ద్వారా చిరంజీవులుగా మిగిలిపోతారన్నారు. అవయవదానంపై ప్రతి ఒక్కరూ అవగాహన కల్గియుండాలని సూచించారు. కార్యక్రమంలో సంఘ రాష్ట్ర సలహాదారుడు డాక్టర్ ఆడెపు రాజేంద్రప్రసాద్, మలిపెద్ది కృష్ణశాస్త్రి, కవిత, రమేష్, మాడ్గుల అశోక్, మొగిలి, రాజు, కిషన్, రాము, వికాస్, అనిల్ తదితరులున్నారు.



బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న అశోక్ తదితరులు

ఆర్థిక పుష్టిని సృష్టించే పథకాలు అవసరం

విద్యారణ్యపురి: సంక్షేమ పథకాలు పేదరిక నిర్మూలనకు ఉపయోగపడాలని, ఈక్రమంలో ఆర్థిక పుష్టి కలిగించే పథకాలను ప్రభుత్వాలు ప్రవేశపెట్టి అమలు చేయాలని హైదరాబాద్‌లోని సెంట్రల్ యూనివర్సిటీ ఆర్థికశాస్త్ర విభాగం ప్రొఫెసర్ చిట్టి కృష్ణారెడ్డి సూచించారు. స్వదేశీ జాగరణ మంచ్ హనుమకొండ జిల్లాశాఖ ఆధ్వర్యంలో హనుమకొండలోని సామజగన్మోహన్ స్మారక భవనలో ఆదివారం నిర్వహించిన సంక్షేమం, ఉచిత పథకాలు అనే అంశంపై నిర్వహించిన సదస్సులో ఆయన మాట్లాడారు. నైపుణ్యాలు పెంచేవిధంగా తగిన చర్యలు తీసుకోవాలని చెప్పారు. స్వదేశీ జాగరణ మంచ్ నాయకుడు సాయిప్రసాద్ మాట్లాడుతూ స్థానిక ఉత్పత్తులను వినియోగిస్తే మంచి ఫలితాలు ఉంటాయని పేర్కొన్నారు. సదస్సులో తెలంగాణ రాష్ట్ర సంపర్క్ ప్రముఖ్ గురిజాల రవీందర్, స్వదేశీ జాగరణ మంచ్ వరంగల్ విభాగ్ కన్వీనర్ కంది శ్రీనివాస్‌రెడ్డి, హనుమకొండ జిల్లా కన్వీనర్ భరత్‌కుమార్, జిల్లా బాధ్యులు హరినాథరావు, వెంకన్న, డాక్టర్ సురేష్, ప్రభాకర్, జంగా గోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

కాజీపేట రూరల్: రవాణారంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, ఆర్టీసీని పరిరక్షించాలని పబ్లిక్ అండ్ ప్రైవేట్ ట్రాన్స్‌పోర్టు వర్కర్స్ ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.వీరయ్య డిమాండ్ చేశారు. రవాణారంగ కార్మికుల యాత్ర కాజీపేట జంక్షన్‌కు ఆదివారం చేరుకోగా కార్మికులు స్వాగతం పలికారు. ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు గాదె ప్రభాకర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వీరయ్య మాట్లాడుతూ 12లక్షల మందికి పైగా పనిచేస్తున్న రవాణారంగ కార్మికులకు సంక్షేమ బోర్డు లేదని, ఫలితంగా ప్రభుత్వం నుంచి ఎలాంటి సహకారం అందడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుప్పాల శ్రీకాంత్ మాట్లాడుతూ ఆర్టీసీని పరిరక్షించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. సంఘర్షణ యాత్రలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్, జిల్లా ఆఫీస్ బేరర్స్ వేల్పుల సారంగపాణి, మెట్టు రవి, బొల్లారపు సంపత్, పుల్ల అశోక్ పాల్గొన్నారు.

హసన్‌పర్తి: రవాణా రంగంలో పనిచేస్తున్న కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏఎస్.రావు డిమాండ్ చేశారు.

క్రీడలతో ప్రత్యేక గుర్తింపు

కాశిబుగ్గ: క్రీడల్లో రాణిస్తే ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని నెహ్రూ యువ కేంద్రం అధికారి అన్వేష్ అన్నారు. వరంగల్ ఓసిటీ స్టేడియంలో నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లా స్పోర్ట్స్ మీట్‌లో ఆదివారం అథ్లెటిక్స్, బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా బ్యాడ్మింటన్‌లో గీసుకొండ ప్రథమ స్థానం, సంగెం మండలం జట్టు రెండోస్థానంలో నిలిచింది. అథ్లెటిక్స్‌లో నర్సంపేట మొదటి స్థానం, గీసుకొండ జట్టు రెండో స్థానంలో నిలిచింది. విజేత జట్లకు అన్వేష్ బహుమతులు ప్రదానం చేశారు.



విజేతలతో నెహ్రూ యువ కేంద్రం సభ్యులు

సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం

● ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్
● బీసీ వెల్ఫేర్ హాస్టల్ ఎదుట ఎస్ఎఫ్ఐ ఆందోళన

పరకాల: విద్యారంగ సమస్యల పరిష్కారంలో తెలంగాణ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్ ఆరోపించారు. రాష్ట్రంలోని హాస్టల్ విద్యార్థులకు మెస్ కాస్మోటిక్ చార్జీలను పెంచాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ నాయకులు పరకాల పట్టణంలోని బీసీ వెల్ఫేర్ హాస్టల్ ఎదుట విద్యార్థులతో కలిసి ఆదివారం ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా మంద శ్రీకాంత్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో విద్యార్థులకు ధరలకు అనుకూలంగా కాస్మోటిక్ చార్జీలను పెంచడం లేదన్నారు. ఎస్ఎంహెచ్ హాస్టల్స్‌కు సొంత భవనాలు లేకపోవడంతో అద్దె భవనాల్లో కనీస సదుపాయాలు లేక తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం హాస్టల్స్‌కు సొంత భవనాలు నిర్మాణం చేయాలని లేని పక్షంలో ఉద్యమాలను ఉధృతం చేస్తామన్నారు. ఈ ఆందోళనలో జిల్లా ఉపాధ్యక్షుడు బొచ్చు కల్యాణ్, విష్ణు, బొచ్చు ఈశ్వర్, బొచ్చు నితిన్, నరేష్‌కుమార్, మహేందర్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.



ఆందోళన చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

జర్నలిస్టులుగా గుర్తించాలి

హన్మకొండ చౌరస్తా: ఆకాశవాణిలో పనిచేస్తున్న క్యాజువల్ అనౌన్సర్, క్యాజువల్ కాంపెరర్స్‌గా పనిచేస్తున్న ఉద్యోగులను జర్నలిస్టులుగా గుర్తించాలని మీడియా అకాడమీ చైర్మన్ నారాయణను ఆ సంఘం అధ్యక్షుడు చిరంజీవి కోరారు. హనుమకొండలోని పబ్లిక్‌గార్డెన్‌లో అనౌన్సర్లు, కాంపెరర్ల సంఘం సమావేశం ఆదివారం జరిగింది. కార్యక్రమంలో మగ్దూం, శ్యాం, ఎల్లయ్య, శ్రీనివాస్, కిషోర్ పాల్గొన్నారు.

పరకాలలో బోనాల వేడుకలు

పరకాల: పరకాల పట్టణంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో రేణుకా ఎల్లమ్మ దేవాలయ వార్షికోత్సవం సందర్భంగా బోనాల వేడుకలు నిర్వహించారు. ఆది వారం బోనాలతో బయలుదేరిన గౌడ కులస్తులు గుడికి చేరుకొని మొక్కులు చెల్లించుకున్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ సోదా అనిత, వైస్ చైర్మన్ విజయపాల్‌రెడ్డి, గౌడ సంఘం అధ్యక్షుడు బండి సదానందం, నాయకులు పాల్గొన్నారు.



బోనాలతో ఆలయానికి వెళ్తున్న భక్తులు

తల్లిదండ్రులకు విద్యార్థుల పాదపూజ

హసన్‌పర్తి: హసన్‌పర్తి మండలం పెంబర్తి క్రాస్‌లోని ఐపీఎస్ స్కూల్‌లో 'తల్లిదండ్రులకు పాదపూజ' అనే కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు తమ తల్లిదండ్రులకు పాదపూజ చేశారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ పీఆర్వో కె.రాజారాం, 66వ డివిజన్ కార్పొరేటర్ శివకుమార్, పాఠశాల యాజమాన్యవర్గ సభ్యులు చిటికేశి సదాశివుడు, సురేష్, అజ్మీర రమేష్, సాంబశివరావు, రాజ్‌కుమార్, వైస్ ప్రిన్సిపాల్ చింతకింది వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



తల్లిదండ్రులకు పాదపూజ చేస్తున్న విద్యార్థి